
AP 4PG 11 11 2024 MONDAY qxp_Layout 1 10-11-2024 09:59 PM Page 1

విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాష పై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం 5 శ్రీ సత్యసాయి
సోమవారం 11 - 11 - 2024

# నిధులు దుర్వినియోగం అయితే సర్పంచి,కార్యదర్శి బాధ్యులవుతారు

ఉరవకొండ, నవంబర్ 10(అనంత ప్రభ)

గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలు. గ్రామీణాభివృద్ధికి సంబంధించిన ఏ ప్రభుత్వ కార్యక్రమం అయినా గ్రామంలోని ప్రజల కోసమే రూపొందించబడుతుంది. అయితే గ్రామాభివృద్ధి కోసం రూపొందించిన వ్యూహాలు, పథకాలు ప్రజల దగ్గరకు చేరేందుకు, గ్రామీణ స్థాయిలో అన్ని ప్రభుత్వపథకాల అమలు పర్యవేక్షించడానికి ప్రజల సమస్యలకు తక్షణమే స్పందించేందుకు, గ్రామంలో ప్రభుత్వ ప్రతినిధి ఉండటం అవసరం. గ్రామపంచాయతీ అధిపతిగా, ప్రజలకు బాధ్యునిగా సర్పంచి ఉన్నా, ప్రభుత్వ పథకాలు, ఉత్తర్వులు, ఇతర సంబంధిత సమాచారం అందక ప్రజలు, ప్రజాప్రతినిధులు ఇబ్బందులు పడేవారు. గ్రామస్థాయిలో అన్ని ప్రభుత్వశాఖలను సమన్వయం చేసుకుని, సమగ్ర సమాచారం సేకరించి, ప్రజాప్రతినిధులకు అందజేయడానికి, ప్రజలకూ, ప్రభుత్వానికీ వారధిగా ఒక ప్రభుత్వోద్యోగి ఉండాల్సిన అవసరాన్ని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం, వివిధ రాష్ట్రాలలో గ్రామ పంచాయతీల పరిపాలనా విధానాల్ని పరిగణనలోకి తీసుకుని, ప్రతి గ్రామ పంచాయతీకి ఒక కార్యదర్శి పోస్టును సృష్టించి, 1.1.2002 నుంచి అమలులోకి తెచ్చింది.

(జి.ఒ నెం 369 : పంచాయితీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ (మండల్ -2) తేదీ. 9.12.2001)

పంచాయతీ కార్యదర్శి విధులు

◆సెక్షన్ 31 ప్రకారం సర్పంచ్ యొక్క ఆదేశంతో గానీ లేదా అతడి సూచనతోగానీ కార్యదర్శి, గ్రామపంచాయతీ సమావేశాలకు హాజరుపరుస్తుండాలి. నెలకొక సమావేశాన్ని నిర్వహించాలి. గత సమావేశం జరిగిన నాటి నుంచి 90 రోజుల గడువులోపు మరో సమావేశం నిర్వహించాల్సి ఉంది. దీనికి సర్పంచ్ ఆమోదం తెలియజేయకపోతే కార్యదర్శి తనంతట తానే సమావేశం నిర్వహించవచ్చు. గ్రామపంచాయతీ మీటింగులకు సాధారణంగా కార్యదర్శి హాజరై, చర్చల్లో పాల్గొనవచ్చు. కానీ అందులో ఓటు చేసేందుకు, తీర్మానం ప్రవేశపెట్టేందుకు అధికారం లేదు.

◆సెక్షన్ 32 ప్రకారం గ్రామ పంచాయతీ, వాటి కమిటీల తీర్మానాలు అమలుచేయడం కార్యదర్శి బాధ్యత. ఒకవేళ కార్యదర్శి దృష్టిలో ఏదైనా తీర్మానం చట్టానికి వ్యతిరేకంగా ఉన్నా, లేదా పంచాయతీరాజ్ చట్ట పరిధిని దాటి ఉన్నా లేదా ప్రజా భద్రతకు, జీవితానికి, ఆరోగ్యానికి ప్రమాదం కలిగించే విధంగా ఉన్నా అలాంటి విషయాన్ని కమిషనర్ లేదా ఆదేశాల కోసం లేదా తీర్మానం కోసం నివేదిక పంపించాలి. (సెక్షన్ 246)

– పంచాయతీ కార్యదర్శి గ్రామపంచాయతీకి చెందిన అందరు అధికారులు, సిబ్బందిపై నియంత్రణ కలిగి ఉంటాడు.




◆సెక్షన్ 268 (2)(15) జి.ఒ 72 ప్రకారం పన్నులు, లైసెన్సులు, అనుమతుల విషయంలో సంబంధింత వ్యక్తుల నుంచి ఏదైనా సమాచారం రాబట్టే అధికారం ఉంది.

◆ అవసరమైనప్పుడు సివిల్ ప్రొసీజర్ కోడ్, 1908లో సూచించిన విధంగా సాక్షులను హాజరుపరచి, పరీక్షించే అధికారమూ ఉంది. సరైన కారణం లేకుండా ఎవరైనా సెక్షన్లు అతిక్రమిస్తే జరిమానా విధించవచ్చు. సమన్లు అందుకున్న తరువాత ఏదైనా కారణంచేత హాజరు కాలేకపోతే కనీసం రెండు లేదా మూడు రోజుల ముందుగా కార్యదర్శికి, అధికారికి తెలియజేయాలి.

◆ నిధుల దుర్వినియోగమైతే సర్పంచితోపాటు కార్యనిర్వహణాధికారి (కార్యదర్శి) కూడా బాధ్యుడవుతాడు.

పంచాయతీ కార్యదర్శి ఉద్యోగవిధులు

జి.ఒ. నెం.4 పరంగా శాఖ (మండల) ద్వారా పంచాయతీ కార్యదర్శుల కర్తవ్యాలకు సంబంధించిన నియమాలు జారీ చేయబడ్డాయి.

పై ఆదేశాల ప్రకారం పంచాయతీ కార్యదర్శి గ్రామపంచాయతీ పరిధిలోనే నివసించాలి. గ్రామపంచాయతీ ఆధీనంలో పనిచేయాలి. కార్యదర్శి మరికొన్ని విధులను, బాధ్యతలను నిర్వర్తించాలి.

1 గ్రామ పంచాయతీ పరిపాలనా విధులు

- సర్పంచ్ ఆదేశాల మేరకు పంచాయతీని సమావేశపరచాలి.
- పంచాయతీ సమావేశాలు, ఇతర కమిటీ సమావేశాలకు తప్పనిసరిగా హాజరుకావాలి.
- పంచాయతీ, కమిటీల తీర్మానాలను అమలుచేయాలి.
- ప్రభుత్వ, పంచాయతీ ఆస్తులకు, భూములకు రక్షణ కల్పించాలి. గ్రామ చావడిలను నిర్వహించాలి.
- ప్రభుత్వ భూములను, భవనాలను, ఇతర ఆస్తులను అన్యాక్రాంతం జరిగినప్పుడు, ఇతరులు దుర్వినియోగం చేసినప్పుడు పై అధికారులకు తెలియజేయాలి.
- పంచాయతీకి అవసరమైన రిజిష్టర్లు నిర్వహించాలి. పంచాయతీ పన్నులను సక్రమంగా నూటికి నూరుపాళ్లు వసూలు చేయాలి.

2.సాధారణ పరిపాలనా పరమైన విధులు

ప్రభుత్వం తరపున పన్నులు వసూలు చేయాలి. గ్రామ రికార్డులు, అకౌంట్లు సక్రమంగా సకాలంలో నిర్వహించాలి.

- 100 శాతం పంటల అజమాయిషీ, సర్వే రాళ్ల తనిఖీ చేయాలి.
- వివాహ ధృవీకరణ పత్రం, నివాసం, ఆస్థి విలువ, భూమి హక్కు సర్టిఫికేట్ జారీ చేయాలి.
- కుల ధృవీకరణ, ఆదాయం, సాల్వెన్సీ సర్టిఫికెట్లు ఇవ్వడంలో ప్రాథమిక రిపోర్టు సమర్పించాలి.
- ఏదైనా సర్టిఫికెట్టుకు సంబంధించిన సమాచారం అందుబాటులో లేకపోతే నాన్ అవైలబిలిటీ సర్టిఫికేటు ఇవ్వాలి.
- గ్రామంలో పారిశుధ్యాన్ని నిర్వహించాలి. రోజూ వీధులు తనిఖీ చేసి, కనుగొన్న లోపాలను సిబ్బంది చేత సరిచేయించాలి.
- గ్రామపంచాయతీ తన కర్తవ్యాలను నిర్వహించడంలో పూర్తి సహకారం అందించాలి.
- అగ్ని ప్రమాదాలు, వరదలు, తుపానులు ఇతర ప్రమాదాలలో ముందుజాగ్రత్త చర్యలు, సహాయక చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వానికి సహకరించాలి.
- ఎ.పి ట్రాన్స్‌కో గ్రామస్థాయిలో నిర్వహించే కార్యకలాపాలకు సహకరించాలి.
- అధీకృత ప్రకటన ద్వారా కనీస వేతనచట్టం 1948 ప్రకారం పంచాయతీ సెక్రటరీ ఇన్‌స్పెక్టర్ హొదాలో కనీస వేతనాల అమలుకు చర్యలు తీసుకోవాలి.
- జనన మరణాల రిజిష్టర్లను సంబంధిత చట్టం ప్రకారం నిర్వహించాలి. దీనికోసం రెండు రిజిష్టర్లు మెడికల్ డిపార్టుమెంటు నుంచి పొంది, నెలవారీ నివేదికలు డి.ఎం.హెచ్.ఓకు పంపాలి.
- సంబంధిత చట్టం ప్రకారం వివాహాలకు సంబంధించిన విధులను నిర్వహించి, వివాహాలను రిజిష్టరులో నమోదు చేస్తారు. బాల్య వివాహాలు జరగకుండా చూడాలి. అలా జరిగితే పోలీసు రిపోర్టు ఇవ్వాలి.
- లబ్ధిదారులను గుర్తించడంలోనూ, రుణాలు పంపిణీ, వసూళ్లలోనూ గ్రామసభకు సహాయపడాలి.

## నాలుగు దశాబ్దాల తర్వాత ఒకే చోట కలుసుకున్న బాల్య స్నేహితులు

యాడికి, నవంబర్ 10 (అనంత ప్రభ)

మనకు తెలిసిన వ్యక్తి కొన్ని సంవత్సరాల తర్వాత కనిపిస్తేనే ఎంతో ఆనందంగా పలకరించి మాట్లాడతాము అదే 10 సంవత్సరాలు కలిసి చదువుకొని ఆ తర్వాత ఉన్నత చదువుల కోసం ఎవరి గమ్యంలో వారు వెళ్లి మళ్లీ నాలుగు దశాబ్దాల తర్వాత ఒక చోట కలిసిన వారి ఫీలింగ్స్ ఎలా ఉంటాయో చెప్పనక్కర్లేదు అలాంటి వారంతా ఒక్కచోట కలిస్తే ఆ ఆనందానికి అవధులు ఉండవు అటువంటి మధురమైన క్షణాలను ఆస్వాదించారు యాడికి మండల కేంద్రానికి చెందిన పూర్వ విద్యార్థులు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1980– 81 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు 44 సంవత్సరాల తర్వాత ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఆదివారం పాఠశాలలో జరిగిన ఈ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో దాదాపు 100 మంది విద్యార్థులు తమకు విద్యాబుద్ధులు నేర్పిన వారి గురువులతో కలిసి ఆనాటి గత స్మృతులను గుర్తించుకొని పాఠశాలలో ఈ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం అభినందనీయమని పలువురు పూర్వ విద్యార్థులు తెలిపారు. మొదట పూర్వ విద్యార్థులందరూ కలిసి విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు పూలమాల శాలువాలతో సన్మానించి వారి ఆశీర్వాదాన్ని తీసుకున్నారు. బాల్య మిత్రులందరు ఏరా ఎలా ఉన్నావు, ఎన్నాళ్లయిందో మిమ్మల్ని చూసి ఇంట్లో అందరూ బాగున్నారా అంటూ బాల్య



స్నేహితులు తమ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ తమ చిన్నప్పటి అనుభవాలను గుర్తుకు చేసుకొని మనస్ఫూర్తిగా నవ్వుకున్నారు. తమ కుటుంబ నేపథ్యాలను, కష్టసుఖాలను పంచుకున్నారు, ఈ కార్యక్రమంలో గురువులు భాస్కర్ రెడ్డి, సుబ్బారెడ్డి, కేశవరెడ్డి పాల్గొన్నారు. పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేయడానికి కృషిచేసిన షణ్ముఖరెడ్డి, ధ్రువ నారాయణ, మహేష్, జానపాటి గురుస్వామి, చింతా ఆదిశేషు, భాస్కర్ రెడ్డి, బోనాల తిరుపతయ్య తదితర పూర్వ విద్యార్థులకు వారి బాల్య స్నేహితులు అభినందనలు తెలిపారు

## దశాబ్దాలుగా రాజకీయంగా మోసపోతున్న వాల్మీకులు

కూడేరు, నవంబర్ 10 (అనంత ప్రభ)

అనంతపురం రుద్రంపేట వాల్మీకి కమిటీ హాల్ నందు ఆదివారం రోజున వాల్మీకులు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో వాల్మీకులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన నామినేటెడ్ పదవుల భర్తీలో వాల్మీకి ఫెడరేషన్ చైర్మన్ గా సుశీలమును ప్రకటించడం జరిగింది. రాష్ట్రంలో దాదాపు 40 లక్షల మందికి పైగా వాల్మీకులు ఉన్నారు. వాల్మీకుల దశాబ్దాల కాలంగా రాజకీయాలపై ఉన్న మక్కువ తో తెదేపా పార్టీలకు చేదోడు వాదోడుగా ఉంటూ పార్టీలను ముందుకు తీసుకెళ్లడంలో వాల్మీకులు ఎంతో ఆసక్తి చూపిస్తున్నారు. కానీ ఇటీవల దశాబ్ద కాలం నుండి ఎంతోమంది విద్యావంతులైన వాల్మీకులు చదువు పరంగా డిగ్రీలను పూర్తి చేసి రిటైర్డ్ ఉద్యోగులు కూడా ఎంతోమంది తెదేపా కు నిబద్ధతిగా ఎంతో కష్టపడి పనిచేసిన వారు ఉన్నారు. కానీ జిల్లా రాజకీయాలలో తెదేపా పార్టీని నమ్ముకుని రాజకీయంగా తనదైన శైలిలో పార్టీకి నమ్మకంగా నిబద్ధతగా పార్టీకి కష్టపడి పని చేసిన విద్యావంతులైన వారు కూడా ఎంతోమంది ఉన్నారు. వారికి తెదేపా పార్టీపై ఉన్న అభిమానంతో పార్టీ అండగా ఉంటూ రాజకీయాలపై ఉన్న ఆసక్తితో ఎంతోమంది వాల్మీకులు పార్టీల వైపు మొగ్గు చూస్తూనే ఉన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం వాల్మీకి జయంతిని జరుపుకోవడానికి అధికార ప్రకటన చేసిన సంతోషాన్ని మరవక ముందే నామినేటెడ్ పోస్టులు భర్తీ చేయడంలో వాల్మీకులకు నిరాశను మిగిల్చింది. ఇటీవల రాష్ట్రప్రభుత్వం వాల్మీకులకు పెద్దపీట వేస్తామంటూనే అధికార పార్టీ వాల్మీకులను చిన్న చూపు చూస్తుందని సర్వత్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. కూటమి ప్రభుత్వం వాల్మీకులకు నామినేటెడ్ పోస్ట్ భర్తీ చేయడంలో నిరాశను మిగిల్చిందనే విమర్శలు సర్వత్ర వ్యక్తమవుతున్నాయి. కూటమి ప్రభుత్వం నామినేటెడ్ పోస్టులను భర్తీ చేయడంలో వాల్మీకులు చెందిన వారిని కాకుండా బుజ్జమ్మగా పిలవబడే సుశీలమ్మ తాము ఏకల జాతికి చెందినవారుమని ఆమె మీడియా ముందు స్వయంగా తెలియజేసినప్పటికీ ఆమెకు చైర్మన్ పదవి కట్టబెట్టడం యువత



వాల్మీకి లు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు సమాచారం ఓకే కులాన్ని ఆపాదిస్తూ వాల్మీకులు కాకుండా రాజకీయంగా ప్రాధాన్యత లేని ఏకల కప్పట్రాళ్ల బుజ్జమ్మకు జిల్లా వాల్మీకి ఫెడరేషన్ చైర్మన్ గా ఎలా కేటాయిస్తారంటూ పలు విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అదేవిధంగా జిల్లా రాజకీయాలలో తెదేపా పార్టీ మక్కువ పై పార్టీకి వెన్నంటే ఉంటూ నిరంతరం కష్టపడి పని చేసే వాల్మీకులకు నామినేటెడ్ పోస్టులు భర్తీ చేయడంలో వారికి నిరాసే మిగిల్చింది. ఈ నామినేటెడ్ పదవిని కేటాయించిన విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించాలని వాల్మీకులు మరోసారి తెలియజేశారు. ఈ సమావేశంలో వాల్మీకి సంఘం అనంతపురం జిల్లా అధ్యక్షులు గంగాధర్, ప్రధాన కార్యదర్శి నారాయణస్వామి, వాల్మీకుల బోయ సంఘం జిల్లా అధ్యక్షులు మాధవయ్య, నగర అధ్యక్షురాలు మంజుల, ప్రధాన కార్యదర్శి ముత్యాలు, పెద్దన్న, యాలేరు రామకృష్ణ, వాల్మీకి ఉద్యోగ సంఘం నాయకులు సుధాకర్, కిషోర్, కృష్ణమూర్తి, నరసింహులు, సీనియర్ నాయకులు రమణ, శ్రీధర్ ,కిష్టప్ప, ఓబులేసు, జయప్రసాద్, సత్య సాయి జిల్లా వాల్మీకి ఉద్యోగ సంఘం ప్రధాన కార్యదర్శి శివయ్య తదితరులు పాల్గొన్నారు

## ఈనెల 13న శింగనమల చెరువులో తెప్పోత్సవ కార్యక్రమం..సుబ్బరంగయ్య స్వామి

## ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఆధ్వర్యంలో ముమ్మర ఏర్పాట్లు

శింగనమల , నవంబర్ 10 (అనంత ప్రభ)

శింగనమల మండల కేంద్రంలోని శ్రీ రంగరాయల చెరువులో ఈనెల 13వతేదీ బుధవారం తెప్పోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నట్లు శింగనమలకు చెందిన వేద పండితులు సుబ్బరంగయ్య స్వామి శాస్త్రి తెలియజేశారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ కార్తీక మాసంలో తెప్పోత్సవం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని ఆయన తెలియజేశారు. శింగనమల గ్రామ ప్రజలు మరియు మండల ప్రజలు,ఆయకట్టు రైతులు,పలు ఆలయాల కమిటీ సభ్యులు,దేవాదాయ శాఖ మరియు ఎండోమెంట్ శాఖ ఆధ్వర్యంలో తెప్పోత్సవం కార్యక్రమం జయప్రదం చేయవలసినదిగా కోరారు. కార్తీక మాసంలో తెప్పోత్సవ కార్యక్రమం గత శతాబ్దాల కాలం నుంచి నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని తెలియజేశారు. ఇప్పటికే తెప్పోత్సవం కార్యక్రమాలకు అవసరమైన ఏర్పాట్లను శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ, టిడిపి సీనియర్ నాయకులు బండారు లీలావతి, రవికుమార్ నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. కార్తీక మాసంలో నిర్వహించే తెప్పోత్సవ కార్యక్రమం ఆరోగ్యానికి కూడా ఎంతో శుభప్రదం అని తెలియజేశారు. కార్తీక మాసంలో కార్తీక స్నానం ఆచరించడం, దీపం వెలిగించడం ఎంతో శుభప్రదమని తెలియజేశారు. కార్తీక మాసం అందరికీ ఎంతో శుభప్రదమని అందుకే



ఈ మాసంలో ఎంతోమంది అయ్యప్ప స్వామి, శివమాలలు, వివిధ స్వాముల మాలలు వేస్తారని తెలియజేశారు.

తెప్పోత్సవంలో భాగంగా గోల్కొండ వెంకటరమణ స్వామి, దుర్గాంజనేయస్వామి,షిరిడి సాయినాథ మరియు శ్రీ సీతా రాములు,శివపార్వతులు, నగరేశ్వర స్వామి విగ్రహాలు ఊరేగింపు కార్యక్రమం నిర్వహించబడుతుందని తెలియజేశారు. అనంతరం ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఈ పూజా కార్యక్రమంలో రైతులు, ప్రజలు అందరూ పాల్గొని జయప్రదం చేయవలసిందిగా ఆయన తెలియజేశారు.

## ముస్లిం మైనారిటీలకు, మత పెద్దలకు మైనార్టీ దినోత్సవ శుభాకాంక్షలు : ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల , నవంబర్ 10 (అనంత ప్రభ)

మైనార్టీ దినోత్సవం సందర్భంగా ముస్లిం మైనారిటీలకు, మత పెద్దలకు శింగనమల నియోజకవర్గము ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రావణిశ్రీ మాట్లాడుతూ టీడీపీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ నుండి ముఖ్యమంత్రి చంద్రబాబు వరకు ముస్లిం మైనారిటీలకు పలు సంక్షేమ పథకాలను అమలు చేసారని తెలిపారు.

తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్, ఏర్పాటు, హజ్ హౌస్, సబ్సిడీ రుణాలు, దుల్హన్ పథకాలు, రంజాన్ తోఫా, కుట్టు మిషన్లు, మసీదుల మరమ్మతులుకు ఆర్థిక సహాయం, తదితర అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేయడమైనది.

ప్రస్తుత కూటమి ప్రభుత్వం లో హజ్ యాత్రికులకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం, మసీదు ల నిర్వహణ



కు 5 వేలు, చంద్రన్న మదర్శ నవీన విద్యా పథకం కింద 185 మదర్శలలో 555 మంది విద్యా వాలంటీర్ల నియామకం, ఉర్దూ బాషా పాఠశాలలో ఉపాధ్యాయుల నియామకం మొ. త్వరలోనే అమలు కానున్నాయని ఎమ్మెల్యే శ్రావణిశ్రీ తెలిపారు. అంతేకాకుండా ఈద్గా, స్మశానవాటికల కొరకు స్థలాలు ఇవ్వనున్నారని శ్రావణిశ్రీ పేర్కొన్నారు

## బండమీద పల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం



శింగనమల , నవంబర్ 10 (అనంత ప్రభ)

శింగనమల మండలం బండమీద పల్లి గ్రామంలో శింగనమల నియోజకవర్గం ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పిలుపు మేరకు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకురాలు బండారు లీలావతి ఆదేశాల మేరకు టిడిపి నాయకులు బండమీద పల్లి కాయల రమణ యాదవ్ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి సభ్యత్వ నమోదు కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చెన్నయ్య, జయరాం యాదవ్, ప్రతాప్, రామన్న యాదవ్, వెంకటరమణ యాదవ్, ఫక్రుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

## జల్సాలకు అలవాటు పడి దొంగతనాలు



శింగనమల, నవంబర్ 10 (అనంత ప్రభ)

జల్సాలకు అలవాటు పడిన ఆ యువకుడు అప్పులు చేశాడు. వాటిని తీర్చేందుకు ద్విచక్ర వాహనాల చోరీల బాట పట్టాడు. చివరకు పోలీసులకు చిక్కి కటకటాల పాలయ్యాడు. గార్లదిన్నె మండల పరిధిలోని కోటంక గ్రామ సమీపంలో ద్విచక్ర వాహనాల చోరీ కేసులో ప్రధాన నిందితుడు శంకర్‌సాయికుమార్‌ను పోలీసులు శనివారం అరెస్టు చేశారు. అతని నుంచి 24 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు అనంతపురం రూరల్ డీఎస్పీ వెంకటేశ్వర్లు తెలిపారు. స్థానిక పోలీసుస్టేషన్ ఆవరణలో శింగనమల సీఐ కౌలుట్లయ్య, ఎస్సై గౌస్‌బాషా, పోలీసు సిబ్బందితో కలిసి డీఎస్పీ విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఈ నెల 7న ఉదయం ధర్మవరం పట్టణానికి చెందిన తిరుపాల్ ద్విచక్ర వాహనం గార్లదిన్నెలో చోరీకి గురైంది. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పోలీసులు రెండు బృందాలుగా ఏర్పడి కేసును ఛేధించారు. గార్లదిన్నె మండలం సంజీవపురం గ్రామానికి చెందిన శంకర్‌సాయికుమార్ పదోతరగతి వరకు చదివి జల్సాలకు అలవాటు పడి చేసిన అప్పులు తీర్చాలని ద్విచక్ర వాహనాల దొంగతనాలను ఎంపిక చేసుకున్నాడు. వివిధ ప్రాంతాల్లో దొంగలించిన వాహనాలను ఒక చోట దాచి పెట్టాడు. వాటిని బెంగళూరు, బళ్లారికి తరలించి అమ్మడానికి ప్రయత్నించాడు. అదే తరుణంలో కల్లూరులో దొంగలించిన ద్విచక్ర వాహనాన్ని కోటంక గ్రామ సమీపాన పాడుబడిన రేకులషెడ్డులో దాచి ఉంచాడు. ఎస్సై గౌస్‌బాషాకు సమాచారం రావడంతో అతన్ని అదుపులోకి తీసుకుని విచారించారు. అనంతపురం, గార్లదిన్నె, నార్పల, శింగనమల, నంద్యాల, ధర్మవరం, ఆదోని, బాగేపల్లి ప్రాంతాల్లో దొంగలించిన 24 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని, నిందితుడిని కోర్టులో హాజరుపరిచినట్లు డీఎస్పీ తెలిపారు. ఎవరైనా తక్కువ ధరకు వాహనాలు అమ్ముతామని ఆశ చూపితే మోసపోవద్దని, కొనే ముందు పత్రాలు అన్ని సక్రమంగా ఉన్నాయో లేదో చూసుకోవాలని డీఎస్పీ సూచించారు. కేసును ఛేదించిన పోలీసు సిబ్బందిని అభినందించారు.

## ముగిసిన అంతర్ కళాశాలల క్రీడా పోటీలు



గుంతకల్లు, నవంబర్ 10 (అనంత ప్రభ)

పట్టణంలోని శ్రీ శంకరానంద గిరిస్వామి డిగ్రీ కళాశాలలో జరుగుతున్న శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయ అంతర్ కళాశాలల పురుషుల క్రీడా పోటీలు శనివారం ముగిసినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. ఖోఖోలో శ్రీ శంకరానందగిరిస్వామి డిగ్రీ కళాశాల (గుంతకలు), హ్యాండ్‌బాల్‌లో నారాయణ బిపెడ్ కళాశాల (తాడిపత్రి), ఫుట్‌బాల్‌లో మంగళకర కళాశాల (పుట్టపర్తి), రగ్బీ పోటీల్లో ఆర్ట్స్ కళాశాల (అనంతపురం) విజేతలుగా నిలిచాయని వివరించారు. విజేతలకు కళాశాల డైరెక్టర్ గోపాల్, శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం స్పోర్ట్స్ సెక్రటరీ జెస్సీ, బహుతులను అందజేసి అభినందిచారు.

## రీసెర్చ్ ప్రాజెక్ట్‌లకు సహకారం



అనంతపురం, నవంబర్ 10 (అనంత ప్రభ)

జేఎన్‌టీయూ (ఏ)కు రీసెర్చ్ ప్రాజెక్టులు అందేలా సహకారం అందిస్తామని డీఆర్‌డీఓ మాజీ చైర్మన్, కేంద్ర రక్షణ మంత్రి మాజీ సలహాదారు డాక్టర్ జి. సతీష్ రెడ్డి అన్నారు. జేఎన్‌టీయూ (ఏ) ఇంజినీరింగ్ కళాశాల ఎలక్ట్రికల్ విభాగం పూర్వ విద్యార్థి అయిన సతీష్ రెడ్డి శనివారం వర్సిటీని సందర్శించారు. కాన్ఫరెన్స్ హాలులో ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాలకు ఎల్లప్పుడూ సహకారం అందిస్తానన్నారు. లేజర్స్, ఇమేజ్ ప్రాసెసింగ్, సైబర్ టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి అంశాలపై గెస్ట్ లెక్చర్, ప్రాజెక్టులు ఏర్పాటు చేస్తానన్నారు. డీఆర్‌డీఓ నుంచి పూర్తి సహకారం ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ వీసీ సుదర్శనరావు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎస్.కృష్ణయ్య, ఓఎస్డీటూ వీసీ ప్రొఫెసర్ ఓ దేవన్న, ప్రొఫెసర్ ఎస్వీ సత్యనారాయణ, పూర్వ విద్యార్థుల సంఘం డైరెక్టర్ ప్రొఫెసర్ పి. సుజాత, ప్రొఫెసర్ కేపీ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం.



పామిడి, నవంబర్ 10 (అనంత ప్రభ)

రాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా గుంతకల్లు నియోజకవర్గ శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు 6,7 వ వార్డుల నందు కరూర్ శివ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కరూరు శివ మాట్లాడుతూ రూ 100 చెల్లించిన వారికి గతంలో ఉన్నటువంటి రెండు లక్షల బీమా ను ప్రస్తుతం ఐదు లక్షలకు పెంచడం జరిగిందని, అంతేకాకుండా సభ్యత్వ నమోదు కార్డు ఉన్న వ్యక్తి చనిపోయిన రోజే పదివేల రూపాయలు తక్షణ సాయం అందుతుందని, ప్రతి ఒక్క కార్యకర్తకి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని ఈ సందర్భంగా తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో కరూర్ శివ, డీలర్ జాఫర్ మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది..

# ఉరవ'కొండ'లో కబ్జా

- చోద్యం చూస్తున్న పంచాయతీ, రెవెన్యూ అధికారులు.
- యదేచ్ఛగా కొండలో కబ్జాలు.



ఉరవకొండ, నవంబర్ 10 (అనంత ప్రభ)

నాటి ఉరగాద్రి నేటి ఉరవకొండ. కొండలు అభివృద్ధి పనులు కొందరు చేపడుతుంటే,మరి కొందరు మాత్రం యథేచ్ఛగా పట్టణంలోని స్థానిక' కొండ'లో ఓ వ్యక్తి యథే చ్ఛగా కబ్జాకు పాల్పడ్డారు. కొండలో ఇంటి నిర్మాణం చేపట్టారు. అంతటితో ఆగక ఆ వ్యక్తి మరింత స్థలాన్ని కబ్జా చేయడానికి యత్నాలు సాగిస్తున్నారు. ఈ క్రమంలో జెసిబి సాయంతో కొండలోని రాళ్లను చదును చేస్తున్నప్పటికీ అటు పంచాయతీ అధికారులు గానీ, ఇటు రెవెన్యూ అధికారులు గానీ కబ్జా నిరోధక చర్యలు చేపట్టడంలో చోద్యం చూస్తున్నారని విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి.

గత వేసవిలో ఎండ వేడిమి కి 'కొండ' పగుళ్ళతో దర్శనమిస్తుంది. కొండ దిగువ భాగానా కొందరు ఆక్రమించి దేవస్థానాన్ని నిర్మించారు. అప్పట్లో ఆ వ్యక్తి సొంత స్థలంగా భావించి స్థలాన్ని కబ్జా చేసి దేవస్థానాన్ని తానొక్కడే అక్కడ నిర్మించినట్లు పెద్ద బిల్డప్ ఇచ్చారు . అప్పట్లో పంచాయతీ అధికారులకు పెద్ద ఎత్తున ముడుపులు చెల్లించి కబ్జాకు పాల్పడి దేవస్థానాన్ని, కళ్యాణమంటపాన్ని నిర్మించిన సంఘటనలు ఉన్నాయి.

ఇది ఇలా ఉంటే తాజాగా మరో వ్యక్తి కొండలు ఏకంగా ఇంటి నిర్మాణాన్ని చేపట్టి, స్థల కబ్జా కోసం తీవ్రయత్నాలు సాగిస్తున్నప్పటికీ పంచాయతీ రెవెన్యూ అధికారులు దేఖాతలు చేస్తున్నారు. అధికారులు కొమ్ముకాస్తున్నారు

కబ్జాదారులపై సమగ్ర విచారణ జరిపించి కబ్జా నిరోధక చర్యలు చేపట్టాలి. ప్రభుత్వ ఆస్తులు పంచాయతీ స్థలాలుయథేచ్ఛగా ధారా దత్తం చేస్తున్నప్పటికీ, ఆస్తులు పరిరక్షించాల్సిన అధికారులు చోద్యం చూస్తున్న దరిమెలా జిల్లా కలెక్టర్ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

## వ్యక్తిగత అర్జీల కార్యక్రమాన్ని విజయవంతం చేయండి. వ్యవసాయ కార్మిక సంఘము



కూడేరు, నవంబర్ 10 (అనంత ప్రభ)

కూడేరు గ్రామ సచివాలయాల వద్ద భారత కమ్యూనిస్టు పార్టీ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నవంబర్ 18న వ్యక్తిగత అర్జీల సమర్పణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వ్యవసాయకార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బి కేశవరెడ్డి పేర్కొన్నారు.18న నిర్వహించే అర్జీల కార్యక్రమాల కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం . కేశవ రెడ్డి మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం హయాంలో పేదలకు గ్రామాల్లో ఒకటిన్నర సెంట్లు, పట్టణాల్లో 1 సెంటు చొప్పున ఇళ్లస్థలాల పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఆయా ఇళ్లస్థలాలు పట్టణాలకు సుదూరంగా నివాస యోగ్యం కాని ప్రాంతాలలో కేటాయించడం జరిగిందని పేర్కొన్నారు . గత ప్రభుత్వం ఇచ్చే 1 సెంటు స్థలం పేదల నివాసానికి ఏమాత్రం సరిపోదని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ), ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (బికెఎంయు)లు ఆనాడే వైసిపి ప్రభుత్వానికి చెప్పినప్పటికీ ఖాతరు చేయకుండా నాటి ప్రభుత్వం మొండిగా ముందుకెళ్లింది అని తెలిపారు . 32 లక్షల మందికి ఇళ్లపట్టాలు యిచ్చినప్పటికీ పేదలు ఆ స్థలాలపట్ల సుముఖత చూపలేదన్నారు . పైగా ఇంటి నిర్మాణానికి ఇచ్చే ఆర్థిక సహాయం కూడా కేవలం రూ. 1,80,000/-లు మాత్రమే ప్రకటించడం జరిగిందిన్నారు. ఆ ఆర్థిక సహాయంతో పునాదులు కూడా పూర్తిచేయలేమని పేదలెవ్వరూ కూడా ఇంటి నిర్మాణం చేపట్ట లే దన్నారు. ప్రస్తుత. ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చలాన్నారు

ఈకార్యక్రమంలో సిపిఐ తాలూకా కార్యదర్శి జె. మల్లికార్జున వ్యవసాయ. కార్మిక సంఘము జిల్లా కమిటీ సభ్యులు పెరుగు సంగప్ప.వ్యవసాయకార్మిక సంఘము జల్లా నాయకులు సూర్య నారాయణ. రమణ తాలూకా అధ్యక్షులు. మాలరాయుడు. సిపిఐ మండలకార్యదర్శి. నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే కేసులా?



అనంతపురం, నవంబర్ 10 (అనంత ప్రభ)

అనంతపురం: 'ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అక్రమ కేసులు నమోదు చేస్తున్నారు. వైఎస్సార్ సీపీ సోషల్ మీడియా కార్యకర్తలపై కేసులు పెట్టి వేధిస్తున్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే తీవ్ర పరిణామాలు ఉంటాయి' అని పార్టీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామి రెడ్డి హెచ్చరించారు. టీడీపీ అధికారిక ఖాతాలు, ఆ పార్టీ కార్యకర్తలు సామాజిక మాధ్యమాల్లో ఇష్టారీతిన పెడుతున్న పోస్టులపై చర్యలు తీసుకోరా అని ప్రశ్నించారు. శనివారం అనంతపురం డీఎస్పీ శ్రీనివాసరావును పార్టీ శ్రేణులతో కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఎంతో మంది ముఖ్యమంత్రులు అయ్యారని, గతంలో ఎన్నడూ లేని రీతిలో రాష్ట్రంలో నేడు రాజకీయ పరిస్థితులు నెలకొన్నాయన్నారు. శాంతిభద్రతలను పరిరక్షించాల్సింది పోయి వైఎస్సార్ సీపీని టార్గెట్ చేస్తున్నారన్నారు. చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పాలనలో వైఫల్యం చెందిందని, వాటిని కప్పిపుచ్చుకునేందుకు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని విమర్శించారు. ఇటీవల పిఠాపురంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హోం మంత్రినే కాకుండా పరోక్షంగా చంద్రబాబు పనితీరునూ విమర్శించారన్నారు.అప్పటి నుంచి పాలనా వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు వైఎస్సార్ సీపీ సోషల్ మీడియా కార్యకర్తలను అరెస్ట్ చేయడం ప్రారంభించారన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్‌సిక్స్ హామీలపై చేతులెత్తేశారని, ఈ క్రమంలో ఆ హామీల వీడియో క్లిప్పింగ్‌లను పెడుతుంటే జీర్ణించుకోలేక గొంతు నొక్కడానికి ప్రయత్నిస్తున్నారన్నారు. టీడీపీ అధికారిక సోషల్ మీడియా అకౌంట్లలో అసభ్యకరంగా పోస్టులు పెడుతున్నారని, వైఎస్ జగన్, ఆయన సతీమణి, తల్లి, మాజీ మంత్రులు, మహిళా నేతలను జుగుప్సాకరంగా చిత్రీకరించి పోస్టులు పెడుతున్న వాళ్లను ఎందుకు అరెస్ట్ చేయడం లేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఐదు నెలలుగా మహిళలు, చిన్నారులపై యథేచ్ఛగా దాడులు, అత్యాచారాలు జరుగుతున్నాయన్నారు. వాటిని కట్టడి చేయడం చేతగాక వైఎస్సార్ సీపీని టార్గెట్ చేస్తున్నారని దుయ్యబట్టారు. ప్రభుత్వ దాష్టీకాలపై ప్రజాస్వామ్యబద్ధంగా ఎంతవరకైనా వెళ్తామని స్పష్టం చేశారు. రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛను హరించేలా చంద్రబాబు పాలన కొనసాగుతోందని జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ మండిపడ్డారు. హామీలను అమలు చేయాలని కోరితే అక్రమ కేసులు పెడుతున్నారన్నారు. లా అండ్ ఆర్డర్ గాడి తప్పిందని ఉపముఖ్యమంత్రి చెప్పారంటే రాష్ట్రంలో ఎలాంటి పాలన సాగుతోందో అర్థం చేసుకోవచ్చన్నారు. అనంతపురం నగర పాలక మేయర్ వసీం సలీం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి కక్షసాధింపులకు పాల్పడుతున్నారన్నారు. ఏ కేసులోనైనా అరెస్ట్ చేస్తే 24 గంటల్లో కోర్టు ముందు హాజరుపరచాల్సి ఉంటుందని, కానీ అవేవీ పట్టించుకోకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్‌పర్సన్ వేదాంతం నాగరత్నమ్మ, డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్లు ఫయాజ్, నార్పల సత్యనారాయణ రెడ్డి, వైఎస్సార్ సీపీ నగర అధ్యక్షుడు చింతా సోమశేఖర్ రెడ్డి, జేసీఎస్ జిల్లా కోఆర్డినేటర్ వెన్నం శివా రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఆలమూరు శ్రీనివాస రెడ్డి, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు ఉమ్మడి మదన్‌మోహన్ రెడ్డి, మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షుడు సైఫుల్లా భేగ్, కార్పొరేటర్లు ఇసాక్, రహంతుల్లా, కమలభూషణ్, నాయకులు రాధాకృష్ణ, అమర్‌నాథ్ రెడ్డి, శ్రీనివాసులు, శివా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నడవలేని వృద్ధులకు ఇంటి వద్దకే ప్రభుత్వం అందించే నిత్యవసర సరుకులు



శింగనమల, నవంబర్ 10 (అనంత ప్రభ)

శింగనమల నియోజకవర్గం శాసనసభ్యురాలు ఎమ్మెల్యే.శ్రీ బండారు శ్రావణి శ్రీ ఆదేశాల మేరకు.సింగనమల గ్రామ పర్యటనలో రేషన్ డీలర్లు సింగనమల.గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి మసూద్ వల్లి.మానవత్వంతో నడవలేని వృద్ధులకు ప్రభుత్వం అందించే నిత్యవసర సరుకులు శకుంతల ఇంటి వద్దకే వెళ్లి ఇవ్వాలని సూచించడంతో ఎమ్మెల్యే సూచనలను పాటిస్తూ డీలర్లు శింగనమల మండల కేంద్రంలో నడవలేని స్థితిలో మంచం మీదే ఉన్న వృద్ధురాలు ఇంటి వద్దకే వెళ్లి రేషన్ బియ్యం సరుకులు అందిస్తున్న రేషన్ డీలర్ సింగనమల.ప్రధాన కార్యదర్శి.మసూద్ వలి తెలుగుదేశం పార్టీ నాయకులు.కార్యకర్తలు పాల్గొన్నారు

## కూడేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



కూడేరు, నవంబర్ 10 (అనంత ప్రభ)

కూడేరు మండలం స్థానిక మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు 1990 - 19 91 పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆదివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఆనాటి పాఠశాలలో విద్యను అభ్యసించిన పాఠశాల ఉపాధ్యాయులు వారి నేర్పిన విద్యాబుద్ధులు వారి నేర్పిన క్రమశిక్షణ, తో ఒక్కొక్కరు ఒక్కొక్క స్థాయిలో స్థిరపడడం చాలా సంతోషంగా ఉందని వారు ఆనందాన్ని వ్యక్తం చేశారు.తల్లి తండ్రి తర్వాత గురువే దైవము అని అలనాటి ఉపాధ్యాయులను వారి చెప్పిన పాఠ్యాంశంలోని పాఠాలను గుర్తు తెచ్చుకోవడం జరిగిందన్నారు. నాడు పాఠశాల నందు చదువుకునే రోజుల్లో అన్న, తమ్ములు అక్క చెల్లెల్లు అనే సోదరి భావంతో ఒకరికి ఒకరు కలిసి చదువుకునేవారమని నేడు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంతో పాఠశాల నందు ఒకరికొకరు కలవడం చాలా అభినందనీయమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో అలనాటి పూర్వ విద్యార్థులు అందరూ కలిసి సంతోషాన్ని వ్యక్తం చేసుకున్నారు..

## బళ్లారి జిల్లాలో పలు వివాహా వేడుకలకు హాజరైన కమ్మూరు



కూడేరు, నవంబర్ 10 (అనంత ప్రభ)

కర్ణాటక రాష్ట్రములోని బళ్లారి జిల్లా కేంద్రములో ఆదివారం రోజు కమ్మూరు నాగరాజు వారి మిత్రబృందం కలిసి పలు వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమములో పెద్దలు, గురువులు, శ్రేయోభిలాషులు మాజీ ఐఏఎస్ అధికారి శ్రీ కుంటిమద్ది లక్ష్మీనారాయణ మరియు ఇతర పెద్దలతో కలిసి పాల్గొని, వధూవరులను ఆశీర్వదించారు

## దుష్టశక్తుల నుంచి సంఘాన్ని కాపాడుకుందాం



అనంతపురం, నవంబర్ 10 (అనంత ప్రభ)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘాన్ని దష్టశక్తుల నుంచి కాపాడుకుందామని రాష్ట్ర అధ్యక్ష, ప్రధాకార్యదర్శులు ధర్మాల శ్రీకాంత్‌రాజు, జి.అస్కానరావు పిలుపునిచ్చారు. శనివారం అనంతపురంలోని ఉపాధ్యాయ భవనంలో సంఘం జిల్లా కార్యరర్గ సమావేశం జరిగింది. రాష్ట్ర అధ్యక్ష, ప్రధానకార్యర్శులు మాట్లాడుతూ ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అత్యంత బాధ్యాతాయుతమైన సంఘం అన్నారు. గత ఐదేళ్లలో ఉద్యోగుల సహకారంతో ఎంతో కష్టపడి సంఘాన్ని అభివృద్ధి చేసుకున్నామన్నారు. సంఘం పేరు చెప్పుకుంటూ ఒక చీకటి వ్యక్తి ఊరూరూ తిరుగుతూ నాతో కలిసిరండి అద్భుతాలు సృష్టిస్తానంటూ ఉద్యోగులను నమ్మిస్తున్నారన్నారు. తన వ్యక్తిగత ఎదుగుదల కోసం సూర్యనారాయణ అనే వ్యక్తి ఆరాటపడుతున్నాడంటూ మండిపడ్డారు. ఆయనను కుతంత్రాలను పసిగట్టి సంఘం నుంచి బహిష్కరించామని చెప్పారు.

జిల్లా నూతన కమిటీ

ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (ఏపీజీఈఏ) జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా పాటిల్ విజయభాస్కర్‌రెడ్డి (రెవెన్యూ), కార్యదర్శిగా జూపల్లి రమణకుమార్ (విద్యాశాఖ), కోశాధికారిగా లక్ష్మయ్య, ఉపాధ్యక్షులుగా కె.వెంకటేశులు, ఎ.గోవిందు, జె.చంద్రకాంతరావు, ఎం.జయరామిరెడ్డి, ఉప కార్యదర్శులుగా బాబు, పి.సమీరఖాన్, పి.గిరిధర్, పి.సుధాకర్, కార్యనిర్వాహక కార్యదర్శులుగా శ్రీనివాస్, బాబా నూరుద్దీన్‌ను ఏకగ్రీకవంగా ఎన్నుకున్నారు. అలాగే నగర కమిటీ అధ్యక్షుడిగా బి.పెద్దన్న, కార్యదర్శిగా జిలాన్‌బాషా, ఉపాధ్యక్షులుగా పార్థసారథి, సి.వెంకటనారాయణ, అంజి, రాజునాయక్, ఉపకార్యదర్శులుగా రామాంజనేయులు, ఓబుళపతిని ఎన్నుకున్నారు.

AP 4PG 11 11 2024 MONDAY qxp_Layout 1 10-11-2024 09:59 PM Page 3











# కోడిగుడ్డు జుట్టుకు రాసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు

గుడ్డు సులభంగా పొందగలిగే ఆహారం ఇది మీ జుట్టు సమస్యను అధిగమించడానికి మంచి పరిష్కారం. జుట్టుకు కోడిగుడ్డు రాసుకోవడం వల్ల జుట్టు రాలిపోకుండా నిరోధించడమే కాకుండా మీ జుట్టుకి కావసిన అనేక పోషక విలువలు అందిస్తుంది. ముఖ్యంగా పోషకాలు, బయోటిన్ మరియు బి-కాంప్లెక్స్ విటమిన్లు కోడి గుడ్డు లో లభిస్తాయి ఇవి మీ జుట్టును మూలాల నుండి బలోపేతం చేసి కొత్త జుట్టును పరగడానికి సహాయపడుతుంది మరుయు జుట్టును ఒత్తుగా చేస్తుంది.

కోడిగుడ్డు జుట్టుకు రాసుకోవడం వలన కలిగే ప్రయోజనాలు

కొన్నిసార్లు జుట్టు మధ్యలో విరిగిపోతుంది తెగిపోతూ ఉంటుంది. ఈ కారణంగా జుట్టు పెరగడం ఆగిపోతుంది. ఈ పరిస్థితిలో కోడి గుడ్డు లో ఉండే పచ్చసొన జుట్టుని దృఢంగా చేయడానికి సమ-ర్థవంతంగా పనిచేస్తుంది ఎందుకంటే గుడ్డు పచ్చసొనలో ఉన్న లుటిన్ జుట్టును దృడంగా చేసి జుట్టు తెగిపోకుండా కాపాడుతుంది.

జుట్టు ప్రకసవంతగా చెస్తుంది

జుట్టు పెద్దదిగా దట్టంగా మరియు బలంగా ఉంటే సరిపోదు జుట్టు ఒత్తుగా దృఢంగా ఉండటంతోపాటు జుట్టు తేమగా ప్రకాశవంతంగా కలిగి ఉండటం కూడా అవసరం. జుట్టులో మెరిసే కారణంగా జుట్టు ఆకర్షణగా అందంగా కనిపిస్తుంది. దీని కోసం మీరు తరచూ బ్యూటీ పార్లర్ లేదా సెలూన్‌కి వెళ్లి వివిధ ఉత్పత్తులకు డబ్బు ఖర్చు చేస్తారు కానీ దాని ప్రభావం కొన్ని రోజులు మాత్రమే ఉంటుంది. అదే సమయంలో జుట్టుకి రసాయనాలు వాడడం ద్వారా జుట్టు సహజ ప్రకాశాన్ని కోల్పోతుంది. ఈ సందర్భంలో జుట్టుకి కోడిగుడ్డు రాసుకోవడం వల్ల ఈ సమస్యను సహజంగానే చాలావరకు పరిష్కరించుకోవచ్చు. కోడి గుడ్డు తెల్ల సోనలో ఉండే ప్రోటీన్ మీ జుట్టును పోషించి ఆరోగ్యకరమైన షైన్‌ని ఇస్తుంది.

జుట్టు రాలడాన్ని నివారిస్తుంది

జుట్టుకు 70 శాతం ప్రోటీన్ అవసరమని . ఈ సందర్భంలో గుడ్లలోని ప్రోటీన్ మీ జుట్టుకు జరిగిన నష్టాన్ని భర్తీ చేస్తుంది. ఇది మీ జుట్టు నిర్మాణంలో దెబ్బతిన్న కెరాటిన్ నయం చేసి జుట్టు రాలడాన్ని నివారిస్తుంది

గుడ్డు తెల సోన



కోడి గుడ్డు లో ఉన్న తెల్ల సోనలో ప్రోటీన్ పుష్కలంగా ఉంటుంది. ఇందులో నియాసిన్, రిబోఫ్లేవిన్, మెగ్నీషియం, పొటాషియం మరియు సోడియం వంటి ఖనిజాలు ఉంటాయి ఇవి జుట్టు పెరగడానికి సహాయపడతాయి. జిడ్డుగల జుట్టు ఉన్నవారు కోడి గుడ్డు లో ఉన్న తెల్లసొన మాత్రమే వాడాలి ఎందుకంటే ఇది మీ జుట్టు చర్మంపై ఉండే జిడ్డు ఉత్పత్తిని నియంత్రించడానికి సహాయపడుతుంది.

గుడ్డు-పచ్చసొన

గుడ్డు పచ్చసొన కూడా ప్రోటీన్ అధికంగా ఉంటుంది (తెలుపు కంటే తక్కువ). బి-కాంప్లెక్స్ విటమిన్లు మరియు ఫోలిక్ ఆమ్లం యొక్క గొప్ప మూలం. గుడ్డు పచ్చసొనలో ఉన్న కొవ్వు జుట్టును బాగా కండిషన్ చేస్తుంది. పొడి మరియు ఎక్కువ తేమ లేని జుట్టు ఉన్నవారు కోడిగుడ్డు పచ్చసొన వాడాలి.

మొత్తం గుడ్డు

పచ్చసొన మరియు తెల్లసొనలో రెండూ ప్రోటీన్ యొక్క మంచి మూలం అయినప్పటికీ, గుడ్డు తెలుపు మరింత పోషకమైనది. మీరు మొత్తం గుడ్లను ఉపయోగిస్తే, మీరు పచ్చసొన మరియు గుడ్డు యొక్క రెండింటి ప్రయోజనాన్ని పొందుతారు. సాధారణ మరియు మిశ్రమ జుట్టు ఉన్న మహిళలకు మొత్తం గుడ్ల వాడితే మంచిది.

# మొఘల్ చక్రవర్తులకు ఎండు అల్లం అంటే ఎందుకంత ప్రేమ?



ఎండు అల్లాన్ని మొఘల్ చక్రవర్తులు సౌంత్ లేదా సోంత్ అని పిలుస్తారు. ఇప్పటికీ చాలా రాష్ట్రాల్లోని ప్రజలు దీన్ని అలానే పిలుస్తారు. భారతీయ సుగంధ ద్రవ్యాల్లో ఇది కూడా ఒకటి. మొఘలులకు ఎండు అల్లం అంటే ఎంతో ఇష్టం. వండిన ప్రతి వంటకంలోనూ దీన్ని వేసి వండాల్సిందే. ఇది చైనాలో పుట్టిందని చెబుతారు, కానీ కొంతమంది దీని పుట్టిల్లు భారత దేశమే అంటారు. ఎండు అల్లం వాడడం అనేది ఐదు వేల సంవత్సరాల నుంచి ప్రారంభమైందని చరిత్రకారులు చెబుతారు. క్రీస్తుపూర్వం ఏడు - ఎనిమిది శతాబ్దాలలో రచించిన ఆయుర్వేద గ్రంథం 'చరక సంహితం'లో 'హరిద్వర్గ' అధ్యాయంలో ఈ సోంత్ ప్రస్తావన ఉంది. చైనా నుండి భారతదేశానికి వచ్చిన బౌద్ధ సన్యాసి షాహియాన్ తన పుస్తకంలో కూడా అల్లం గురించి వివరిస్తూ చైనా, భారత దేశంలో దాని సాగు గురించి రచించాడు. ఈ రెండు దేశాల వల్లే అల్లం ప్రపంచ దేశాలన్నింటికీ వ్యాప్తి చెందింది. ఇప్పుడు భారతదేశం అల్లం ఉత్పత్తిలో అగ్రగామిగా ఉంది. అమెరికా, సౌదీ అరేబియా వంటి దేశాలకు మన దేశం నుంచే ఎగుమతి అవుతోంది అల్లం.మొఘల్ చక్రవర్తులు మన దేశాన్ని పరిపాలించిన కాలంలో అక్బర్ చక్రవర్తి ఆగ్రాలో అల్లాన్ని అధికంగా పండించేలా చేశారు. అలాగే అక్కడి నుంచి లాహోర్‌కు కూడా రవాణా చేసేవారు. ఎండు అల్లానికి పెద్ద మార్కెట్ అప్పట్లో లాహోర్లో ఉండేదని చెబుతారు.

## ఆయుర్వేదంలో ముఖ్య పాత్ర



Image credit: istockphoto.com/ajaykampani

ఆయుర్వేదంలో పొడి అల్లానికి ఎంతో ప్రాముఖ్యత ఉంది. దీన్ని చాలా ఔషధాలలో ఉపయోగిస్తారు. పొడి రూపంలో, కషాయం రూపంలో, మాత్రల రూపంలో, లేహ్యం రూపంలో కొన్ని సంవత్సరాలుగా ఆయుర్వేదంలో దీన్ని ఉపయోగిస్తున్నారు. ఆయుర్వేద గ్రంథం చెబుతున్న ప్రకారం ఎండు అల్లం పొడి గుండెకు మేలు చేస్తుంది. రక్తస్రావాన్ని నివారిస్తుంది. క్యాన్సర్ నిరోధకంగా కూడా పనిచేస్తుంది. ఆహారంపై ఆసక్తి కలిగేలా చేస్తుంది. అందుకే ఎండు అల్లాన్ని రోజూ ఉపయోగించమని సూచిస్తుంది ఆయుర్వేదం.

## ఎండు అల్లంతో ఇంటి చిట్కాలు



1. కడుపులో మంటగా ఉన్నప్పుడు అల్లం పొడిని కాస్త గోరువెచ్చని నీటిలో కలుపుకుని తాగితే వెంటనే ఆ సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది.
2. గొంతు నొప్పి లేదా తలనొప్పి చికిత్స కోసం కూడా దీన్ని ఉపయోగించవచ్చు. ఎండు అల్లం పొడిని పేస్టులా తయారు చేసి తల పైన అప్లై చేసుకున్నా, గొంతు పైన అప్లై చేసుకున్నా నొప్పి తగ్గుతుంది.
3. జలుబు నుండి వెంటనే ఉపశమనం కలగాలంటే ఎండు అల్లం పొడిలో కాస్త బెల్లం కలిపి భోజనం చేశాక తినాలి.
4. బరువు తగ్గాలనుకునే వారికి కూడా పొడి అల్లం చాలా మేలు చేస్తుంది. దీనిలో థర్మోజనిక్ ఏజెంట్లు అంటే వేడిని పెంచే పదార్థాలు ఉంటాయి. ఈ అల్లం పొడి శరీరంలోని కొవ్వుని కాల్చి బరువు తగ్గడానికి సాయం పడుతుంది.

# త్రిఫల చూర్ణం తీసుకుంటే అందం, ఆరోగ్యం- దాన్ని ఎలా తీసుకోవాలంటే?

అజీర్తి సమస్యలు వేధిస్తున్నాయా? రాత్రి నిద్ర తర్వాత జుట్టు రాలిపోవడం జరుగుతుందా? మొహం మీద ఎప్పుడు మొటిమలు వస్తూ ఇబ్బంది పెడుతున్నాయా? కావిటీస్ తో బాధపడుతున్నారా? అధిక బరువు కూడా వేధిస్తుందా? ఈ సమస్యలన్నింటికి ఒక్కటే పరిష్కారం. అదే ఆయుర్వేదంలోని త్రిఫల చూర్ణం. ఎన్నో ప్రయోజనాలు కలిగిన గొప్ప మూలికల పదార్థం. జీర్ణకోశ సమస్యల దగ్గర నుంచి దంతాలు పుచ్చిపోకుండా కాపాడే వరకు ఇది అన్ని విధాలుగా ఉపయోగపడుతుంది. వ్యాధులని తగ్గించి దీర్ఘాయువుని పెంచేందుకు దీన్ని తీసుకోవచ్చని ఆయుర్వేద నిపుణులు సూచిస్తున్నారు.

## త్రిఫల అంటే ఏంటి?

అమలాకి, బిభితాకి, హరితకి అనే మూడు ఆయుర్వేద మూలికల పొడి ఈ త్రిఫల చూర్ణం. ఆయుర్వేదం ప్రకారం వాటా, పిత, కఫ దోషాలని ఇది సమతుల్యం చేస్తుంది. శక్తివంతంగా అనారోగ్యాలు లేకుండా చురుకైన జీవితాన్ని గడిపేందుకు త్రిఫల చూర్ణం సహాయపడుతుంది. అమలాకి అంటే ఉసిరి. కాలేయ పనితీరుని నియంత్రిస్తుంది. యాంటీ ఆక్సిడెంట్లతో నిండి ఉంటుంది. బిభితాకి కఫ దోషాన్ని సమతుల్యం చేస్తుంది. పెద్ద పేగుని శుభ్రపరుస్తుంది. శ్వాసకోశ వ్యవస్థని కాపాడుతుంది. హరితకిలో యాంటీ మైక్రోబయల్ లక్షణాలు ఉన్నాయి. జీర్ణవ్యవస్థని మెరుగుపరచడానికి సహాయపడతాయి.

## ఎలా తీసుకోవాలి?

త్రిఫల పొడి, క్యాప్సూల్, ద్రవ రూపంలో లభిస్తుంది. ఏది ఎంచుకున్నా మంచిదే. మౌత్ వాష్, చర్మ సంరక్షణ లేదా జుట్టు సంరక్షణ కోసం ఉపయోగించాలని అనుకుంటే దాన్ని పొడి రూపంలో తీసుకోవాలి. రుచి నచ్చకపోతే క్యాప్సూల్స్ గా తీసుకోవచ్చు. దీని వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు..

వ్యర్థాలని తొలగిస్తుంది: పేగుల్లోని విష వ్యర్థాలని తొలగించడంలో సహాయపడుతుంది. జీర్ణక్రియని మెరుగుపరుస్తుంది. రోజంతా శక్తి పుష్కలంగా ఉంటుంది. పెద్ద పేగు శుభ్రపడటం వల్ల అధిక బరువు తగ్గించేందుకు సహాయపడుతుంది.



గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది: త్రిఫల చూర్ణం తీసుకోవడం వల్ల శరీరంలోని హానికరమైన చెడు కొలెస్ట్రాల్ స్థాయిలని తగ్గిస్తుంది. ధమనుల్లో ఫలకం ఏర్పడకుండా అడ్డుకుంటుంది. అధిక రక్తపోటుని తగ్గించి గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఊబకాయం, మధుమేహం వల్ల కలిగే గుండె సమస్యల నుంచి రక్షిస్తుంది.

కంటికి మేలు: కంటి శుక్లం, దృష్టి లోపం, గ్లకోమా వంటి వ్యాధులను నివారించడంలో సహాయపడుతుంది. త్రిఫల చూర్ణాన్ని రోజూ తీసుకోవడం వల్ల కంటి చూపు మెరుగుపడుతుంది.

రోగనిరోధక శక్తిని పెంచుతుంది: యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సి, టానిన్లు, ఫినాల్స్, పాలీఫెనాల్స్, ఫైటో కెమికల్స్ తో పాటు ఇతర పోషకాలు అధికంగా ఉన్నాయి. యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉండటం వల్ల జలుబు, దగ్గు, సాధారణ ఇన్ఫెక్షన్లు, అలర్జీలని నయం చేసేందుకు సహాయపడుతుంది. తెల్ల రక్తకణాల స్థాయిని పెంచుతుంది.

ఐబీఎస్ కి చికిత్స: ఇరిటేటబుల్ బవెల్ సింద్రోమ్(ఐబీఎస్) చికిత్సకి కొన్ని సందర్భాల్లో ఉపయోగపడుతుంది. మలబద్ధకం సమస్య ఉంటే దీన్ని తీసుకోవచ్చు. ఒకవేళ అతి-సారం ఇబ్బంది పెడుతుంటే మాత్రం ఈ చూర్ణం తీసుకోకపోవడమే ఉత్తమం.

దంత సమస్యకి నివారిణి: యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు కలిగిన త్రిఫల చూర్ణం తీసుకోవడం వల్ల దంతాలు పుచ్చిపోకుండా కాపాడుతుంది. చిగురు వాపుని తగ్గిస్తుంది. దీని మౌత్ వాష్ గా తీసుకుంటే నోటి ఇన్ఫెక్షన్స్ ని నివారిస్తుంది.

జుట్టు పెంచుతుంది: జుట్టు ఆరోగ్యానికి ఇది చాలా చక్కగా ఉపయోగపడుతుంది. ఈ చూర్ణాన్ని కొబ్బరి నూనెతో కలిపి తలకు, జుట్టుకి బాగా పట్టించాలి. ఒక గంట తర్వాత తేలికపాటి షాంపుతో శుభ్రం చేసుకోవాలి. వారానికి రెండు సార్లు ఈ రెమిడీని ప్రయత్నిస్తే మీరు మంచి ఫలితాలు చూస్తారు.

మొటిమలు తగ్గిస్తుంది: విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. చర్మాన్ని మృదువుగా

# అరుదైన మౌలిక నీలం పసుపు



## కొబ్బరినూనె,కరివేపాకుతో నూనె..

కొబ్బరినూనె గురించి తెలియని వారు ఉండారు. దీనిలోని పోషకాలు ఆయుర్వేదం ప్రకారం జుట్టుని సంరక్షిస్తుంది. ఇందులో లారిక్ యాసిడ్ ఉంటుంది. ఇది జుట్టు షాఫ్ట్‌లోకి చొచ్చుకుపోయి ప్రోటీన్‌లా పని చేస్తుంది. ఇక కరివేపాకులో యాంటీ ఆక్సిడెంట్స్, అమైనో యాసిడ్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి జుట్టుని పెరిగేలా చేస్తాయి. ఈ రెమిడీని ఉపయోగించడానికి పాన్‌లో కొబ్బరినూనెని వేడి చేసి కొన్ని తాజా కరివేపాకులు వేయండి. దీన్ని వేడి చేసి చల్లారనివ్వండి. దీనిని జుట్టుకి మసాజ్ చేయండి. ఓ రాత్రంతా అలానే ఉంచొచ్చు. లేదా 30 నిమిషాల పాటు ఆగిన తర్వాత షాంపూ చేయండి.

## భృంగరాజ్..

భృంగరాజ్.. ఈ మధ్యకాలంలో ఎక్కువ పాపులర్ అవుతున్న మూలిక ఇది. ఇప్పుడంటే సిటీల్లో ఉన్నవారికి తెలుస్తుంది. కానీ, అంతకుముందు గ్రామాల్లోని వారికి ఇది తెలుసు. ఈ చెట్టులో ఎక్కువగా ఐరన్, విటమిన్ ఇ, మెగ్నీషియం వంటి పోషకాలు ఉన్నాయి. ఇవి జుట్టు కుదుల్ళని బలంగా చేస్తాయి. నూనెలో ఈ ఆకులు వేసి మరిగించి అది గోరువెచ్చగా అయ్యాక తలకి రాసుకోవాలి. ఇది స్కాల్ప్‌ని బలంగా చేస్తాయి. నిద్రపోయే ముందు తలకి రాయడం వల్ల జుట్టు రాలే సమస్యలు తగ్గుతాయి.

## ఉల్లిపాయ రసం..

ఉల్లిపాయ రసం కూడా జుట్టు పెరిగేలా చేస్తుంది. దీనిలో సల్ఫర్ ఎక్కువగా ఉంటుంది. ఇది కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచి జుట్టుని బలంగా చేస్తుంది. ఉల్లిరసాన్ని కొబ్బరి నూనెలో కలిపి అందులోనే మందార, కరివేపాకు ఇతర మూలికలు వేసి ఆయిల్‌ని మరిగించి గోరువెచ్చగా అయ్యాగా తలకి రాయాలి. దీని స్కాల్ప్, హెయిర్‌కి మసాజ్ చేయాలి. కనీసం 30 నిమిషాలు అలాగే ఉంచండి.

## ఉసిరి పొడి..

ఉసిరి పొడిలో యాంటీ ఆక్సిడెంట్స్ ఎక్కువగా ఉంటాయి. దీనిని రాయడం వల్ల జుట్టు పెరుగుతుంది. ఇందులో విటమిన్ సి ఎక్కువగా ఉంటుంది. కొల్లాజెన్‌ని ఉత్పత్తి చేసి జుట్టు పెరిగేలా చేస్తుంది. అందుకోసం ఉసిరి ప్యాక్ వేసుకోవచ్చు. ఉసిరిపొడిని నీటితో కలిపి జుట్టుకి ప్యాక్ వేసుకోవాలి. దీని వల్ల జుట్టు రాలడం తగ్గి బాగా పెరుగుతుంది.

# కడుపులో మంటగా ఉందా? ఈ ఆయుర్వేద చిట్కాలతో వెంటనే ఉపశమనం

ఛాతిలో లేదా కడుపులో మంట, కడుపు ఉబ్బరంగా అనిపించడాన్ని గ్యాస్ ప్రాబ్లం అని చెబుతుంటాం. మనలో ఎవరో ఒకరు ఈ సమస్యను ఏదో ఒక సందర్భంలో ఎదుర్కొనే ఉంటాం. కడుపులో గ్యాస్ చేరినపుడు ఛుక్తాయాసంగా ఉంటుంది. గ్యాస్ పైకి లేదా పక్కలకు విస్తరించినపుడు రకరకాలుగా నొప్పి కూడా వస్తుంది. దీని కోసం మామూలుగా యాంటీసీడ్స్(%బాత్ఖుఎఅఎం%) వాడుతుంటారు. ఇవి ఎక్కువ కాలం పాటు వాడితే కిడ్నీల మీద దుష్ప్రభావం పడుతుంది. అలా అని మందులు వేసుకోకపోతే రోజువారీ జీవితంలో చాలా ఇబ్బందులు పడాల్సి వస్తుంది. కనుక ఇతర దుష్ప్రభావాలు లేకుండా చిన్న చిన్న చిట్కాలతో కూడా ఈ సమస్య నుంచి ఉపశమనం పొందవచ్చని ఆయుర్వేద నిపుణులు అంటున్నారు.

ఆయుర్వేద వైద్యులు డాక్టర్ డిక్సా భావ్ సర్ సవలియా ఇన్ స్టాగ్రామ్ ద్వారా అసిడికి కొన్ని చికిత్సల గురించి తెలిపారు. వయసు పెరిగే కొద్దీ పిత్త గుణం ఆధిపత్యం చూపుతుంది. వాత, కఫ దోషాలు బాల్యంలో, ఇంకా వృద్ధాప్యంలో ఎక్కువ ఆధిపత్యంలో ఉంటాయని ఆమె అభి్ర-పాయపడ్డారు.

మనం తీసుకునే ఆహారం విషయంలో నిర్లక్ష్యం వల్ల ఇలాంటి సమస్యలు వస్తాయని సావలియా పేర్కొన్నారు. ఈరోజుల్లో చాలా మంది కంటికి నచ్చింది లేదా రుచి బావుందని తినేస్తున్నారు. ఫలితంగా జీర్ణసంబంధ ఇబ్బందులు వస్తున్నాయి. అంతేకాదు, పెరిగిన ఒత్తిడి కూడా అసిడిటి సమస్య పెరగడానికి మరో కారణం. తగినంత శారీరక శ్రమ లేకపోవడం, వ్యాయామం గురించి పట్టించుకోకపోవడం వంటివి కూడా కారణాలే అని అభిప్రాయపడ్డారు. 12 వారాల పాటు తీసుకోవాల్సిన ఆయుర్వేద చికిత్సల గురించి మూడు రకాల చిట్కాలను వివరించారు "శరీరంలో మాత్రమే కాదు మనసులో కూడా చేరిన పిత్తం తగ్గించి మీ అసిడిటీ సమస్య నుంచి ఉపశమనాన్ని ఇస్తుంది" అని చెప్పారు.

## ధనియాల కషాయం

ఒక గ్లాసు అంటే దాదాపు 300 మి.లీ. నీళ్లు తీసుకొని దానిలో ఒక టేబుల్ స్పూన్ ధనియాలు, 5 పుదీనా ఆకులు, 15 కరివేపాకులు వేసి 5 నిమిషాల పాటు మరిగించాలి. తర్వాత ఈ కషాయాన్ని వడకట్టి పరగడుపున తీసుకోవాలి.

## సోంప్




ప్రతి భోజనం తర్వాత ఒక టీ స్పూన్ సోంఫ్ నమలడం ద్వారా కూడా కడుపు ఉబ్బరం నుంచి ఉపశమనం దొరుకుతుంది.

## రోజ్ టీ

ఒక కప్పు అంటే దాదాపు 150 మి.లీ. నీళ్లు తీసుకుని 3 నిమిషాల పాటు మరిగించాలి. దానికి కొన్ని ఎండు గులాబి రేకులను చేర్చి మూత పెట్టి ఉంచాలి. 5 నిమిషాల తర్వాత వడగట్టి తీసుకుంటే మంచిది. దీన్ని రాత్రి నిద్రకు అరగంట ముందు తాగితే మంచి గుణం కనిపిస్తుంది.

ఇలా.. 12 వారాల పాటు పైన సూచించిన చిట్కాలు పాటించి చూడండి. తప్పకుండా మీ సమస్య దూరం అవుతుందని ఆమె హామీ ఇస్తున్నారు. కొందరు క్రానిక్ అసిడిటీతో కూడా బాధ పడుతుంటారు. వీటికి ఆయుర్వేదంలో మంచి పరిష్కారాలు ఉన్నాయని ఆమె తన పోస్ట్ లో వివరించారు.

# బీచ్‌లో ప్యాంట్ లేకుండా పిచ్చెక్కిస్తోన్న బిపాసా.. 45 ఏళ్ల వయసులోనూ!



చిత్ర పరిశ్రమలో హీరోయిన్‌గా వెలగాలంటే అందం కూడా అవసరమే. టాలెంట్ ఎంత ఉన్న గ్లామర్ ఫీల్డ్‌లో అమ్మాయిల అంద చందాలు కూడా కీలకమే. కానీ అందం లేకపోయినా, పాల మీగడ లాంటి పరువాలు లేకపోయినా స్టార్లుగా రాణించిన ముద్దుగుమ్మలు ఎంతో మంది . ఇలాంటి వారిలో బాలీవుడ్ డస్కీ బ్యూటీ బిపాసా బసు కూడా ఒకరు. హేమహేమీల్లాంటి స్టార్స్ ఉన్న బాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా ఎదిగారు బిపాసా. సోషల్ మీడియాలో యాక్టీవ్‌గా ఉండే బిపాసా బసు తాజాగా పెట్టిన పోస్ట్ వైరల్ అవుతోంది. ఈ వివరాల్లోకి వెళితే..

7 జనవరి 1979లో బెంగాలీ ఫ్యామిలీలో జన్మించారు బిపాసా బసు. ఆమె తండ్రి హిరాక్ సివిల్ ఇంజనీర్, తల్లి మమత గృహిణి. బిపాసాకు ఓ అక్క, చెల్లెలు ఉన్నారు. ఎనిమిదేళ్ల వయసు వరకు ఢిల్లీలో ఉన్న వీరి కుటుంబం , తర్వాత కోల్‌కోతాకు మకాం మార్చింది. 1996లో మోడలింగ్‌లోకి అడుగుపెట్టిన బిపాసా బసు.. గోద్రేజ్ సింథాల్ సూపర్ మోడల్ కాంటెస్ట్‌లో విజయం సాధించారు. ఈ సమయంలో దినో మోరియాతో బిపాసా బసు ప్రేమలో పడ్డారు.

మోడల్‌గా ఉన్న సమయంలో వినోద్ ఖన్నా కళ్లలో పడ్డ బిపాసా బసుకు ఆయన హిమాలయ్ పుత్రలో అవకాశం కల్పించారు. తర్వాత 2001లో సూపర్‌స్టార్ మహేశ్ బాబు నటించిన టక్కరీ దొంగ చిత్రం ద్వారా తెలుగు వారిని పలకరించారు. తర్వాత తన మకాంను ముంబైకి మార్చిన బిపాసా వరుసపెట్టి క్రేజీ ప్రాజెక్ట్స్‌లో అవకాశం దక్కించుకుంది. అప్పటి సెక్సీ బాంబ్ మల్లికా షెరావత్‌ను మించి అందాలు ఆరబోసి కుర్రాళ్లకు నిద్రలేకుండా చేసింది.

జిస్మ్, తుజే మేరే కసమ్, గుణ, జమీన్, రుద్రాక్ష్, చెహ్రా, నో ఎంట్రీ, అపహరణ్, శిఖర్, ఓంకార, ధూమ్ 2, రేస్, గోల్, ఓం శాంతి ఓమ్, నో స్మోకింగ్, దమ్ మారో దమ్, రాజ్ 3, ఆత్మ, క్యాప్చర్ 3 డీ, వెల్‌కమ్ న్యూయార్క్ వంటి సినిమాలతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. తొలినాళ్లలో దినో మోరియాతో ఆరేళ్లు, జాన్ అబ్రహంతో 9 ఏళ్లు, హర్మన్ బవేజాతో మూడేళ్లు డేటింగ్ చేశారు బిపాసా. అన్నింటిలోకి జాన్ అబ్రహంతో ప్రేమా-యణం వార్తల్లో నిలిచింది. బాలీవుడ్‌లో హై ప్రొఫైల్ కపుల్‌గా హల్‌చల్ చేసిన ఈ జంట విడిపోవడం కలకలం రేపింది.

ఇక ఎలోన్ సినిమాలో తనతో కలిసి నటించిన కరణ్ సింగ్ గ్రోవర్‌తో ప్రేమలో పడిన బిపాసా ఆయనను 2016 ఏప్రిల్ 30న పెళ్లాడారు. ఈ దంపతులకు ఓ చిన్నారి సంతానం. దేవి బాసు సింగ్ గ్రోవర్ అని ఆ పాపకు పేరు పెట్టారు బిపాసా దంపతులు. అయితే ఈ చిన్నారి పుట్టుకతోనే గుండెలో రెండు రంధ్రాలు ఉండటంతో మూడు నెలల

# మెగాస్టార్ అంటే పిచ్చి ప్రేమ.. చిరు తాగిన టీ కప్‌ని షోకేస్‌లో పెట్టి, ఈ కమెడియన్ రూటే సెపరేట్!





దివంగత నేరేళ్ల వేణుమాధవ్ స్ఫూర్తితో ఎంతోమంది మిమిక్రీ కళాకారులు తెలుగునాట సత్తా చాటారు. వారిలో శివారెడ్డి ఒకరు. ఈ తరంలో మిమిక్రీ అనగానే వెంటనే గుర్తొచ్చే పేరు శివారెడ్డి. ఎన్నో సినిమాల్లో, వేదికలపై ఎందరో ప్రముఖుల గొంతును మిమిక్రీ చేసి నవ్వులు పూయించి మిమిక్రీనే ఇంటిపేరుగా మార్చుకున్నారు. దాదాపు మూడున్నర దశాబ్దాలుగా పాటలతో, కామెడీతో , మిమిక్రీతో , డ్యాన్సులతో ప్రేక్షకులను అలరిస్తున్నారు శివారెడ్డి. కొన్ని సినిమాల్లోనూ నటించి నటుడిగానూ సత్తా చాటారు.

తెలంగాణలోని రామగుండం పట్టణానికి చెందిన శివారెడ్డి దాదాపు 100 సినిమాలలో నటించడంతో పాటు దాదాపు 6 వేల స్టేజ్ షోలు ఇచ్చారు. తెలుగు రాష్ట్రాలతో పాటు భారతదేశంలోని పలు నగరాలు, విదేశాల్లోనూ శివారెడ్డి ఎన్నో ప్రదర్శనలు ఇచ్చారు. పలు టీవీ ఛానెల్స్‌లో యాంకర్‌గానూ పనిచేసిన శివారెడ్డి తర్వాత ఎందుకో వెనుకబడ్డారు. మీడియాకు దూరంగా ప్రశాంతంగా జీవిస్తున్నారు. అయితే ఇటీవలి కాలంలో వరుస ఇంటర్వ్యూలు ఇస్తూ తన వ్యక్తిగత, సినిమా, మిమిక్రీకి సంబంధించిన ఆసక్తికర విషయాలు పంచుకుంటున్నారు.

మెగాస్టార్ చిరంజీవి అంటే తనకు ఎంతో ఇష్టమని, ఆయనను ఇన్స్‌పిరేషన్‌గా తీసుకునే తాను మిమిక్రీ, సినిమాలలోకి ఎంట్రీ ఇచ్చినట్లు ఎన్నో వేదికలపై చెప్పారు శివారెడ్డి. ఈ నేపథ్యంలో ఓ యూట్యూబ్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మరోసారి చిరంజీవిపై తన అభిమానాన్ని చాటుకున్నారు. మెగాస్టార్‌ను శివారెడ్డి ఎంత ప్రాణంగా ప్రేమిస్తారో ఈ వీడియో చూస్తే తెలుస్తోంది. సదరు ఛానెల్ ప్రతినిధికి తన ఇంట్లో తాను గెలుచుకున్న అవార్డులు, ట్రోఫీలను చూపించారు శివాజీ. ఈ క్రమంలో షోకేస్‌లో కనిపించిన కప్పు అందులో పెట్టిన స్టార్ వెరైటీగా అనిపించి సదరు మీడియా ప్రతినిధి ఇదేంటని అడుగుతాడు.

ఇది మెగాస్టార్ చిరంజీవి తాగిన టీ కప్పు అని.. ఆయన సగం టీ తాగిన తర్వాత ఆ కప్పు అడిగి నేను తాగానని, తర్వాత కప్పుని అడిగి ఇంటికి తెచ్చుకుని షోకేస్‌లో పెట్టుకున్నానని శివారెడ్డి తెలిపారు. దాదాపు 20 ఏళ్ల నుంచి ఈ కప్పును భద్రంగా కాపాడుకుంటూ వస్తున్నానని చెప్పగా.. లక్షలు ఇచ్చినా ఎవరికీ ఈ కప్పును ఇవ్వనని తేల్చిచెప్పారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా.. చిరంజీవిపై శివారెడ్డి ప్రేమను చూసి మెగా ఫ్యాన్స్ ముచ్చటపడుతున్నారు.

# ఫ్యాన్స్ కి పవన్ అన్యాయం..డిప్యూటీ సీఎం వదిలేసిన కల్ట్ సినిమా ఏంటో తెలుసా?



తెలుగు సినిమా దగ్గర ఉన్నటువంటి టాప్ మోస్ట్ స్టార్ హీరోస్ లో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కూడా ఒకరని తెలిసిందే. కాగా పవన్ సినిమా సహా రాజకీయ ప్రయాణం ఒక యుద్ధం లానే నడిచాయి అని తెలిసిందే. సినీ పరిశ్రమలోకి మెగా బ్రాండ్ తోనే వచ్చినప్పటికీ దాని కంటే ముందు పవన్ పడ్డ కష్టం సవాళ్లు ఏంటి అనేవి చాలా తక్కువమందికే తెలుసు.

అలా సినిమాల్లోకి వచ్చిన తర్వాత ఏ హీరోకి లేని విధంగా వరుస బ్లాక్ బస్టర్ హిట్స్ పవన్ ని వరించాయి. కానీ ఇండస్ట్రీ హిట్ ఖుషి తర్వాత పవన్ కి గడ్డు కాలం స్టార్ట్ అయ్యింది. అక్కడ నుంచి జల్సా వరకు చేసిన అన్ని సినిమాలు విఫలం అయ్యాయి. కానీ తన క్రేజ్ మాత్రం తెలుగు రాష్ట్రాల్లో చెక్కు చెదరలేదు.

అయితే మన తెలుగు సినిమా దగ్గర పవన్ వదులుకున్న సినిమాల కోసం ఒక సెపరేట్ ఇంట్రెస్టింగ్ డిబేట్ కూడా పెట్టొచ్చు. పవన్ ఇన్నేళ్ల కెరీర్ లో తాను వదులుకున్న అన్ని సినిమాలు గాని చేసి ఉంటే అవి లేకుండానే ఈ రేంజ్ క్రేజ్ ఉంది ఒకవేళ అవి కూడా చేసి ఉంటే పవన్ క్రేజ్ ఇంకెలా ఉండేదో ఊహలకి కూడ అందదు అని చెప్పడంలో అతి లేదు.

కాగా ఇపుడు వరకు పవన్ వదిలేసిన సినిమాల్లో అతడు, పోకిరి, అమ్మ నాన్న తమిళ అమ్మాయి, ఇడియట్, ఇట్లు శ్రావణి సుబ్రహ్మణ్యం, సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు, ఇంకా చాలా పెద్ద లిస్టే ఉంది. కానీ వీటి అన్నిటికీ మించిన షాక్ ఇపుడు పవన్ ఫ్యాన్స్ కి తగిలింది. పవన్ కోసం రెడీ చేసిన కథల్లో చాలా వరకు మహేష్, రవితేజ లకే వెళ్లాయి. కాగా ఇపుడు చెప్పబోయే సినిమా కూడా రవితేజ దగ్గరకి వెళ్ళిందే అట..

కాగా ఆ సినిమా ఏదో కూడా కాదు రవితేజ కెరీర్ లో కల్ట్ హిట్ 'కిక్' సినిమానే అట. అప్పుడు పవన్ జల్సా సినిమా తర్వాత దర్శకుడు సురేందర్ రెడ్డి కిక్ సినిమా పవన్ కోసమే ముందు అనుకున్నాడట కానీ అది పవన్ చేయలేదు. దీనితో ఆ కథ రవితేజ దగ్గరకి వెళ్ళింది. సీన్ కట్ చేస్తే ఈ సినిమా భారీ హిట్ అయ్యింది. అప్పట్లో అయితే రవితేజ సహా టాలీవుడ్ లో కూడా హైయెస్ట్ గ్రాసర్ గా కూడా నిలిచింది.

మరి ఇప్పటికీ ఈ సినిమాకి తెలుగు ఆడియెన్స్ లో ఒక సుస్థిర స్థానం ఉంది. అలాంటి సినిమాని కూడా పవన్ వదులుకోవడంతో ఇపుడు పవన్ ఫ్యాన్స్ కి తమ అభిమాన హీరో విషయంలో ఏం మాట్లాడాలో కూడా అర్థం కావట్లేదు. కాగా ఈ విషయాన్ని ప్రముఖ నిర్మాత రామ్ తళ్లూరి వెల్లడించారు. దీనితో పవన్ వదులుకున్న ఎన్నో సూపర్ హిట్ సినిమాల్లో ఇదొకటిగా కొత్తగా లిస్ట్ లో జాయిన్ అయ్యింది. మరి ఈ సినిమాలు అన్నీ పవన్ చేసుకుని ఉంటే తన రేంజ్ ఇంకో లెవెల్లో ఉండేది. కానీ అవి వదిలేసి పవన్ రీమేక్ సినిమాలు ప్రిఫర్ చేసుకోవడం గమనార్హం.

# సిటాడెల్ హానీ బన్నీ వెబ్ సిరీస్ రివ్యూ

హానీ (సమంత రుత్ ప్రభు) సినీ నటిగా చెలామణి అవుతూ ఓ ప్రాజెక్ట్ కోసం సీక్రెట్ ఏజెంట్‌గా పని చేస్తుంటుంది. ఆమెకు నాడియా అనే కూతురు కూడా ఉంటుంది. అలాగే రాహీ గంభీర్ (వరుణ్ ధావన్) స్టంట్ మాస్టర్‌గా పనిచేస్తూ బన్నీగా సీక్రెట్ ఏజెంట్‌గా పనిచేస్తుంటాడు. విశ్వ అనే కోడ్ పేరుతో పని చేసే జగన్ (కేకే మీనన్) కోసం వీరద్దరూ పనిచేస్తుంటాడు. డేవిడ్ వద్ద ఉన్న ఓ డిస్క్‌ను దొంగిలించేందుకు రెడీ అవుతారు.


సీక్రెట్ ఏజెంట్ హానీ పేరుతో సీక్రెట్ ఏజెంట్‌గా పనిచేసే సమ-యంలో ఎలాంటి సమస్యలను ఎదుర్కొన్నది? డేవిడ్ వద్ద ఉన్న సమాచారం, దాని వెనుక ఉన్న సీక్రెట్ ఏమిటి? రాహీ గంభీర్‌తో ప్రేమాయణం ఎలా సాగింది? కూతురు నాడియా సినిమా థియేటర్‌లో ఎందుకు ఉంది? సీక్రెట్ ఏజెంట్స్‌గా హానీ, బన్నీ చేపట్టిన ప్రాజెక్ట్ ఏమిటి? విశ్వ కోడ్‌తో జగన్ చేపట్టిన ప్రాజెక్ట్ ఏమిటి? అనే ప్రశ్నలకు సమాధానమే ఈ వెబ్ సిరీస్ కథ.

డేవిడ్ కళ్లు గప్పి ఆయన వద్ద ఉన్న డిస్క్‌ను సొంతం చేసుకోవాలనే ప్లాన్‌తో హానీ ఏజెంట్‌గా పంపడం అనే పాయింట్‌తో కథలోకి తీసుకెళ్లిన తీరు బాగానే ఉంది. కానీ పాయింట్ చుట్టూ రాసుకొన్న యాక్షన్ ఎపిసోడ్ ఎఫెక్టివ్‌గా కనిపించదు. హానీ చేసిన ప్రయత్నంలో జరిగిన యాక్సిడెంట్‌తో కథ ఫ్లాష్ బ్యాక్‌లోకి వెళుంది. అప్పటికే ఏజెంట్‌గా పనిచేసే బన్నీతో పరిచయం, ప్రేమ యూత్‌ను ఆకట్టుకొనేలా ఉన్నాయి. ఆ తర్వాత సినీ నటిగా అవకాశాల కోసం ప్రయత్నిస్తున్న హానీ ఎందుకు సీక్రెట్ ఏజెంట్‌గా మారిందనేది కన్విన్సింగ్‌గా ఉంది.

నటీనటుల విషయానికి వస్తే.. సీక్రెట్ ఏజెంట్‌గాను, లవర్‌గా, తల్లిగా సమంత మూడు వేరియేషన్స్ ఉన్న పాత్రలో నటించి మెప్పించారు. యాక్షన్ సీన్లలో కష్టపడిన విధానం, అలాగే వరుణ్ ధావన్‌తో కలిసి పండించిన రొమాన్స్ హైలెట్‌గా చెప్పుకోవచ్చు. వరుణ్, సమంత మధ్య లిప్ లాక్ యూత్‌కు పండుగ లాంటి విషయంగా మారింది. నాడియా పాత్ర కథలో భావోద్వేగాలను పండించేందుకు ఉపయోగపడింది. చిన్నారి అద్భుతంగా నటించింది. వరుణ్ ధావన్ ఇంతకు ముందెన్నడూ లేని విధంగా యాక్షన్, ఎమోషన్స్‌తో కూడిన క్యారెక్టర్‌లో ఒదిగిపోయాడు. మిగితా క్యారెక్టర్లు కథలో భాగమై నడిచాయి.
ఫుడ్ లేదా శృంగారంలో ఏది కావాలంటే? రోజూ అదే కావాలి అంటూ సమంత షాకింగ్ కామెంట్స్"ఫుడ్ లేదా శృంగారంలో ఏది కావాలంటే? రోజూ అదే కావాలి అంటూ సమంత షాకింగ్ కామెంట్స్"

సాంకేతిక నిపుణుల విషయానికి వస్తే.. అమన్ పంత్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ బాగుంది. జోహన్ హెర్లీన్ సినిమాటోగ్రఫి ఈ మూవీకి స్పెషల్ ఎట్రాక్షన్. ఫైట్స్, ఛేజింగ్ సీన్లను క్యాప్చర్ చేసిన తీరు యాక్షన్ లవర్స్‌ను ఆకట్టుకొనేలా ఉంది. రూసో, రాజ్ డీకే అనుసరించిన నిర్మాణ విలువలు బాగున్నాయి. ప్రియాంక చోప్రా





సిటాడెల్ కథను ఇండియన్ నేటివిటికి మార్చిన విధానం కొత్తగా ఉందని చెప్పుకోవచ్చు.

సమంత యాక్టింగ్, చైల్డ్ సెంటిమెంట్, యాక్షన్ తదితర అంశాల ఆధారంగా రూపొందిన వెబ్ సిరీస్ సిటాడెల్ హానీ బన్నీ. సీక్రెట్ ఏజెంట్ కథాంశం చుట్టు అల్లుకొన్న లవ్, ఎమోషన్స్ కొత్తగా లేకపోయినప్పటికీ.. ఫర్వాలేదనిపిస్తాయి. నాడియా క్యారెక్టర్ ఈ సినిమాకు బలంగా ఉంటుంది. ఈ వారం ఓటీటీలో యాక్షన్ లవర్స్‌కు చక్కటి ఎంటర్‌టైనర్‌గా నిలిచే సిరీస్‌గా ఉంటుంది.

PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com